BHARATH SAMACHAR DIGITAL

30, జనవరి 2026, శుక్రవారం భారత్ సమాచార్

ఆదోని జిల్లాగా ప్రకటించేవరకు పోరాటం ఆగదు: వైసీపీ నేతలు



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: ఆదోని జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్‌తో ఆలూరు జేఏసీ ఆధ్వర్యంలో జరిగే రిలే దీక్షలు 49వ రోజు చేరుకున్నాయి. హాలహర్వి మండలం మెదేహాల్ గ్రామ యువకులు, రైతులు దీక్షలో పాల్గొన్నారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి, కోట్టాల రాజు, కాంగ్రెస్ ఇంచార్జీ పూల రామాంజినేయులు, సిపిఐ నాయకులు దీక్ష కొనసాగిస్తామని తెలిపారు. జేఏసీ నేతలు 5 నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షను పరిగణించి ఆదోని జిల్లాగా ప్రకటించాల్సిందిగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

© 2026 Bharath Samachar